

# “మ్యాడ్ టు టీచ్ అదర్

చిమలమర్రి శ్రీనివాసమూర్తి

**“మీరు ఆ దరిద్రపు సిగరెట్లు మానేస్తారా, లేదా? తేల్చి చెప్పండి!”**

**“అలా శాంతంగా కూర్చో, చెప్తాను.”**

**“ఊఁ, ఇప్పుడు చెప్పండి!”**

“నాకు చాలాకాలంనుండి ఇదే బ్రాండ్ అలవాటయింది. ఇప్పుడు సడెన్‌గా బ్రాండ్ మార్చమంటే నా వల్ల కాదు. దగ్గొస్తుంది.”

“మీ తెలివికి సంతోషించాంలే! ఆ సిగరెట్ మానేసి ఇంకో దరిద్రాన్ని నెత్తికెత్తుకోమని కాదు, నేననేది! అసలీ ముదనష్టపు అలవాటే మానేస్తారా, లేదా అని!”

“తాగేది నేనయితే, బాధ నీకెందుకు?”

“నాకెందుకంటారేమిటండీ? కట్టుకున్నదాన్ని నాకు గాక ఇంకెవరికుంటుందీ బాధ? పొద్దస్తమానం రైలింజన్లా గుప్పుగుప్పుమని పొగ వదులుతూంటే, అసలు రోగాలు మీకంటే మాకే ఎక్కువొచ్చేటట్లుంది. టీవీల్లో, పుస్తకాల్లో చూడటంలేదూ? చదివైనా బుద్ధి తెచ్చుకోకపోతే ఎలా?”

“అయితే మానేస్తాలే!”

“ఎప్పుడు?”

“ఈ క్షణం నుంచే!”

“మరి ఆ చేతిలో రావణకాష్టాన్ని అవతల పారేయండి! ఆ డ్రాయర్ సొరుగులో ఉన్న అరడజను పెట్టెలుకూడా ...!”

“అవేం పాపం చేశాయి?”

“మానేసినవాడికి వాటితో ఏం పని?”

“నేను మానేస్తానన్నది టీ.వీ. చూడటం, పుస్తకాలు చదవటం! సిగరెట్లు కాల్చటం కాదు.”

“సంబడమేలే! పెద్ద జోకేశాననుకుంటున్నారా? నేనేం తమాషాకు మాట్లాడటంలేదు. సీరియస్‌గా అడుగుతున్నాను. ఈరోజు అటో ఇటో తేల్చి చెప్పాల్సిందే! నా మాట వింటారా, వినరా?”

“అసలు నీవు చెప్తే నేను వినితీరాలనేమైనా రూలుందా?”

“అదేం మాటండీ! అలుమగలన్న తరువాత ఒకరి మాట ఒకరు వినకపోతే ఇక పెళ్లెందుకు, సంసారాలెందుకు, చట్టుబండలెందుకు?”

“పెళ్లాం మాట వినటానికే పెళ్లన్నమాట!”

“పెళ్లాం మాటలే వినాలని నేనెందుకంటాను. ఒకరి అభిప్రాయాలను మరొకరు మన్నించాలన్నాను. తప్పా?”

“నో, తప్పు కాదు. అయితే నా అభిప్రాయం కూడా నీవు మన్నిస్తావా?”

“చెప్పండి మీ అభిప్రాయమేమిటో?”

“నీవు ఆ దరిద్రపు కాఫీలు, మేక నమిలినట్లు వక్కపొడి నమలటాలు మానేయ్! ఆ దిక్కుమాలిన సినిమాలు చూడటం మానేయ్! బీరువాలో రెండు డజన్ల చీరలున్నా, ఆ చీరలోడిదగ్గర, దుకాణంలో అప్పయినా చేసి నెలకో చీర కొనే అలవాటు మానేయ్! మీ వాళ్లు ...”

“అదా మీ అక్కసు? చాలా చాలా తప్పులు వెతికి పెట్టుకున్నారే! వాటికీ, మీరు తాగి తగలేసే సిగరెట్లకీ ఏమిటి సంబంధం? బట్టతలకు బోడిగుండికి ముడెయ్యటం తప్పితే ఇందులో ఏమన్నా అర్థం పర్థం ఉందా?”

“అర్థమూ ఉంది, పరమార్థమూ ఉంది. సంబంధం లేకపోవటమేమిటి? ఉంది. నా అభిప్రాయాన్ని కూడా మన్నించదల్చుకుంటే

చెప్పినవి మానేయ్! లేకపోతే పోనీయ్!"

"మీదంతా వితండవాదం కాకపోతే, మీ సిగరెట్లకూ, నా కాఫీ, వక్కపొడులకు ముడెడతారేంటి? సిగరెట్లు తాగితే లంగ్స్ చెడిపోయి క్షయ, కాన్సర్‌లాంటి వ్యాధులు వస్తాయి! పైగా డబ్బు దండగ! ఒకరు తిన్నట్లు లేదు, తాగినట్టు లేదు!"

"కాఫీలు, వక్కపొడుల వల్ల ఆరోగ్యం చెడిపోదంటావ్! ఎవరైనా డాక్టర్ దగ్గరకు పోయి కనుక్కుందాం, పద!"

"లేదని నేనెందుకంటాను. కాకపోతే ఆ దరిద్రపు అలవాటంత తీవ్రమైనది కాదంటాను!"

"మొత్తానికి రెండూ మంచివి కావని ఒప్పుకుంటావు. కాకపోతే డిగ్రీల్లో, తేడా! అంతేనా?"

"తేడా ఉంది కదా మరి! వక్కపొడి నమిలితే అనారోగ్యం అని టీ.వీ.ల్లో రావటంలేదుగా మరి!"

"అదిగో, మళ్లా ట్రాక్ మార్చకు. టీ.వీ.లు చిత్రమూలాలగురించి కాదు మనం మాట్లాడుకుంటున్నది. ఏ అలవాటువల్లనైనా చెడు ఫలితాలు ఉంటాయా, ఉండవా అని మాత్రమే!"

"నేనేం ట్రాక్ మార్చటంలేదు. టీ.వీ.లు కూడా అదే విషయం నొక్కినొక్కి చెబుతున్నాయి కాబట్టి అంటున్నాను. ఇందులో తప్పేముంది?"

"టీ.వీ.లు అదొక్కటే చెప్పటంలా! మెక్‌డావెల్ మ్యూమెంట్స్‌ని, విస్కీ తాగమని చెప్తున్నాయి. బ్రాక్ డాన్సులు, కోతిపూడి డాన్సులు నేర్చుకోమని చెప్తున్నాయి. అడ్డగోలు సంగీతాన్ని విని తరించమంటున్నాయి. నూటయాభై సబ్బులు, షాంపూలు కొనుక్కోమంటున్నాయి. వీటిని ఆదర్శంగా పెట్టుకుంటే ఎప్పుడో రావాల్సిన చిప్ప ఇప్పుడే చేతికందుతుంది!"

"అన్నీ ఎందుకు ఫాలో అవుతామండీ, మీదంతా చోద్యం కాకపోతే! ఏది మంచిదో, ఏది మనకు నచ్చుతుందో దాన్నే ...."

"పిచ్చిదానా! మంచిదానికి అడ్వర్టయిజ్‌మెంటెందుకే? ఇక నచ్చటమంటావా! అది మనిషి మనిషికీ తేడా ఉంటుంది. కొందరికి విస్కీ నచ్చుతుంది. కొందరికి ఆ ఫాషన్స్ నచ్చుతాయి. మరికొందరికా దిక్కుమాలిన సినిమాలు నచ్చుతాయి. నాలాంటివాడికి ..."

"వద్దులెండి! ఇక టీ.వీ.లమీద ఉపన్యాసం ఆపేయండి. అసలు విషయానికి రండి, మీ సిగరెట్లకు నెలకు ఎంతవుతున్నదో ఎప్పుడైనా ఆలోచించారా? రెండు పెట్టెలంటే రోజుకు నలభై రూపాయలు. నెలకు పన్నెండు వందలు. ఏదైనా ఒక కుటుంబాన్ని జీవితాంతం పోషించవచ్చు. ఇరవై సంవత్సరాలు కూడబెడితే ఒక ఇల్లు కొనుక్కోవచ్చు. మీరే ఒకసారి లెక్కేసి చూసుకోండి!"

"నీ కాఫీలకు, వక్కపొడి వగైరాలకు ఎంత అవుతోందో లెక్క వేసుకున్నావా?"

"ఎంత? అహ అంటే నెలకో వందన్నరవుతుంది."

"నెలకు కిలో కాఫీ పొడరు నూట యాభైరూపాయలు. పంచదార, పాలు మరో నూటయాభై. వక్కపొడికి హీనపక్షం మరో యాభై. సినిమాలకు మరో పచ్చనోటు. ఇక చీరలులాంటివి లేకుండానే నాలుగువందల యాభై రూపాయలు. ఇది మాత్రం దండుగ కాదా?"

"బాగుందండీ మీ వరస! సరే, మీ


సంక్రాంతి శుభాకాంక్షలతో ...


దర్శించండి! దానం చేయండి! తరించండి!

## శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానము

వేములవాడ - కరీంనగర్ జిల్లా : 505302

ఫ్యాక్స్ నెం : 08723-36043 Phone: 36040, 36018


శ్రీ రాజరాజేశ్వరిదేవి


శ్రీ రాజరాజేశ్వరస్వామి


శ్రీ లక్ష్మీగణపతివారు

### భక్త మహాశయులకు విజ్ఞప్తి

వేములవాడ శ్రీ పార్వతీ సమేత శ్రీ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానము చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకొన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రముగా వెలసి, దక్షిణకాశిగా పేరుబడియున్నది.

*ఆంధ్రప్రదేశ్‌లోని పేరెన్నికగన్న ప్రముఖ దేవస్థానములలో ఒకటిగా పరిగణించుటవలన రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతములనుండి లక్షల సంఖ్యలో భక్తులను ఆకట్టుకొని వున్నది. భక్తమహాశయుల మనోభీష్టములను నెరవేర్చుతూ భక్తులపాలిట కల్పవల్లిగా ఈ దివ్యక్షేత్రం వందలాది సంవత్సరములనుండి దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుచున్నది.


* ఈ దివ్యక్షేత్రంనందు వెలసియున్న శ్రీ పార్వతీ సమేత శ్రీ రాజరాజేశ్వరస్వామివారిని దర్శించు నిమిత్తము దేశము నలుమూలలనుండి విచ్చేయు భక్తకోటిలో కొంతమందికి ఉచితముగా అన్నదాన సదుపాయము కల్పించుట కొరకు దేవస్థానమువారిచే నిత్యాన్నదాన పథకం ఏర్పాటు గావింపబడియున్నది. భక్తులనుండి క్రింది పేర్కొనిన విధముగా విరాళములను డబ్బు రూపంగా సేకరించబడుచున్నది.

మహారాజ పోషకులు : రూ. 10,116/- | పోషకులు : రూ. 5,116/-లు | సాధారణ పోషకులు : రూ. 1,116/-

అన్నదానమునకు వచ్చు ప్రతి రూపాయి కూడా శ్రీ స్వామివారి మూలధనమునకు చెందును. దాతలనుండి వచ్చు విరాళములు బ్యాంక్‌నందు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయబడును. తద్వారా వచ్చు వడ్డీతో నిత్యాన్నదానమునకు సంవత్సరమునకు ఒకసర్యాయము దాతలు కోరిన తేదీన అన్నదానం జరుపబడును. సాధారణ సభ్యులకు అభిషేకము, పోషకులకు అభిషేకము మరియు మహారాజపోషకులకు అభిషేకము, కుంకుమ పూజ, మరియు అన్నపూజ చేయించుటయేగాక వారి గోత్రనామములు కూడా ఆ రోజున అన్నదానం జరుపు సమయమున ఉచ్చరించబడును. మరియు విరాళదాతలకు ధర్మశాలల నిర్మాణము చేయుటకు కూడా సౌకర్యము కల్పించనైనది. నిర్మాణం చేయబడిన ధర్మశాల విరాళ దాతలకు కేటాయించుటకు క్రింది స్థలములయందు గలవు.

1) శ్రీ లక్ష్మీగణపతి కాంప్లెక్స్ రూ. 80,000 | 2) శివపురం ధర్మశాలలు రూ. 50,000

కావున ఈ నిత్యాన్నదాన నిధిని మరియు నిర్మాణము చేయబడిన నిధులను గదులకు నిధులను సమకూర్చుటలో భక్తులు తమ తమ విరాళములను పంపించువారు శ్రీయుత కార్యనిర్వహణాధికారి, శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం, వేములవాడ, కరీంనగర్ జిల్లావారి పేరున డిమాండ్ డ్రాఫ్టుద్వారా గాని, చెక్కుద్వారాగాని, నగదుగా గాని, ఆంధ్రాబ్యాంక్, ఏ ఇతర జాతీయ బ్యాంకునుండి గానీ విరాళములు చెల్లించవచ్చును.



శ్రీ శికారి విశ్వనాథం
బుగ్గారం శాసనసభ్యులు, చైర్మన్

ధర్మకర్తలమండలి సభ్యులు

యం. బుచ్చిరెడ్డి B.Com.,
కార్యనిర్వహణాధికారి

శ్రీమతి ముదుగంటి విమలాదేవి | సర్వశ్రీ పోలాస నరేందర్ | శ్రీ ఆదెపు లక్ష్మీనారాయణ | శ్రీ కె. శంభిరావు

శ్రీ కవ్వ వెంకటరాంరెడ్డి | శ్రీ గుగ్గిల్ల రంగయ్యగౌడ్ | కె. రవిందర్‌రావు | లక్కం ప్రభాకర్

మాటెందుకు కాదనాలి. మరి నాలుగొందలెక్కడ, పన్నెండు వందలెక్కడ? మీరు కూడా మీ ఖర్చును నాలుగు వందలకే కుదించుకోండి!"

"ఎందుకు కుదించాలి? నీ ఖర్చునుబట్టే నా ఖర్చును లిమిట్ చేసుకోవాలనే నియమమేమైనా ఉందా? నీ అలవాట్లు చీప్‌వి కాబట్టి నీ ఖర్చు తక్కువ. నావి కాస్ట్లీ కాబట్టి ఖర్చు ఎక్కువ. నన్ను గణేష్ బీడీలు కాల్చమంటే ఎలా?"

"మీ రెటమతమే మీది కానీ, అసలు ఆలోచించరేమండీ! పై చదువులకెగబాకుతున్న పిల్లలున్నారు. పెళ్లికొస్తున్న కూతురుంది. అంతా లక్షల్లో వ్యవహారం. మనకంటూ ఇంతవరకూ ఒక పూరి గుడిసైనా లేదు. వెలుగున్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోకపోతే ఎలా? రేపు మీ కేమైనా అయితే నా గతీ, పిల్లల గతీ ఏం కాను?"

"ఏమవుతుంది?"

"ఏమవుతుందా? చిప్ప చేతిలో పట్టుకుని వీథులెంట అడుక్కోవాల్సి వస్తుంది."

"ఇప్పుడీ రాద్ధాంతమంతా నాకేదైనా అయితే మీ బతుకులు బజార్న పడతాయనే భయమన్నమాట. వెర్రిబాగులవాణ్ణి, ఇదంతా నామీద ఒలకబోసే ప్రేమనుకున్నాను. అదేదో సూటిగా చెప్పొచ్చు కదా! ఈ డొంకతిరుగుడు వ్యవహారమెందుకు? అన్నావు కాబట్టి చెప్తున్నాను. మీరు ఆ భయాలేమీ పెట్టుకోవాల్సిన అవసరం లేదు. నా లైఫ్ రెండున్నర లక్షలకు ఇన్ష్యూర్ చేశాను. యాక్సిడెంటులో పోతే మరో అయిదు లక్షలు అదనంగా వస్తాయి. పిల్లలు ముగ్గురిమీద పాలసీలున్నాయి. రెండు ఇళ్లస్థలాలున్నాయి. కనీసం మూడు లక్షలయినా వస్తాయి ఇప్పుడమ్మినా. పిల్లవాడికి ఉద్యోగమిస్తారు. నాకు రావలసిన డబ్బులు దాదాపు మూడు నాలుగు లక్షలొస్తాయి ప్రభుత్వంనుండి. అదనంగా పెన్షన్ వస్తుంది. చిప్ప చేతికి రావాల్సిన అవసరం లేదని నేను హామీ ఇస్తున్నాను, సరేనా?"

"మీరు లేకపోయిన తరువాత ఇవన్నీ నాకెందుకండీ, నెత్తినేసి కొట్టుకోడానికా?"

"మరి ఇందాకటినుండి నువ్వు పాడే పాట అదే కదా?"

"నేనన్నది మీ ఆరోగ్యం పాడవుతుందని. దానికి మీరు ఈ అప్పగింతలు మొదలుపెట్టారు. అసలీ ప్రసక్తి తీసుకురావటం నాదే తప్పు. మీ అశుభం మాటలూ, మీరూనూ."

"సిగరెట్లు మానేసినంత మాత్రాన చిరంజీవినైపోతానా? ఏ దురలవాట్లు లేనివాళ్లు, ఎంతమంది పోవటంలా? ఏ ఆర్టీసీ బస్సో, లారీయో గుద్దేయవచ్చు. ఏ రైల్లో డిరైల్ కావచ్చు. ఏ లాకప్ సెల్‌లోనో ఉరేసుకోవచ్చు, లేదా విషం తాగొచ్చు. పోలీసులివన్నీ ఫ్రీగా సప్లయి చేస్తార్లే! పిచ్చిదానా! చావును ఎవరు చూడొచ్చాడే! ఆ టైము రావాలిగానీ ..."

"ఇక మెట్ట వేదాంతం మొదలయిందన్నమాట. కాలం తీరిపోయినదానికి, కావాలని కోరి కొనుక్కుని తెచ్చుకున్నదానికీ తేడా లేదూ?"

"ఏముంది తేడా? ఆ బుద్ధి పుట్టే కదా ఇటువంటివన్నీ జరిగేది! ఆ గీత నొసట నుండబట్టే కదా! మనదేముందే, అంతా ఆ లీలామానుష విగ్రహుడి లీల!"

"అనవసరంగా ఆయనమీద నెట్టటమెందుకూ? చేసేది మనమూ, నెపం ఆయనమీదనా? ఆయనేమన్నా కలలో కనిపించి, 'భక్తా! పెట్టెలకు పెట్టెలు సిగరెట్లు తాగు!' అని ఆశీర్వదించాడా?"

"ఈ లాజిక్ నీకు అర్థం కాదులే!"

"అవును, నాకు అర్థం కాదు. మీరు ఆది శంకరుల అవతారం కాబట్టి మీకు అంతా తెలుసు. నేను దద్దమ్మను కాబట్టి నాకు అర్థం కాదు. అంత అర్థంకానిదైతే విడమర్చి చెప్పొచ్చుగా!"

## ఆహ్వానము

సంక్రాంతిలక్ష్మి! సత్యంపదలిడ రమ్ము
కృషి నేర్పి, హృదయసంతృప్తి నేర్పి;
కలుములరాణి! లోకములేలగా రమ్ము
కాంక్షలు దీర్చి, సఖ్యతలు గూర్చి;
పైరు పచ్చల తల్లి! బ్రతికింపగా రమ్ము
కాలుష్యమడచి, రోగముల నడచి;
దేవీ మహాలక్ష్మి! దీవింపగా రమ్ము
ఆరోగ్యమొసగి, దీర్ఘాయువొసగి;
సాధనమున పనులు సమకూరగల వంచు
కాంక్షలెల్ల తీరగల వటంచు
ప్రకృతి రక్షణంబె పరమార్థ విజ్ఞాన
దీప్తి యంచు ప్రజకు దెలుప రమ్ము!
అదె భోగి మంట! ధైర్యస్థైర్యముల తెలు
గింటి ముక్కంటుల కంటిమంట!
అదె గంగిరెద్దు! విద్యావివేకంబున
తల యూచి, నర్తించి కులుకు ముద్దు!
అదె రథంబుల ముగ్గు! హృదయాలు వికసింప
పడతులు దిద్దిన పసిడి నిగ్గు!
అదె జియ్యరయ్య! వేదార్థప్రబోధంబు
పరువెత్తి చాటించు పంతులయ్య!
పౌరుషారుణరేఖలు ప్రజ్వలింప
వినయవిద్యాసుగంధంబు విస్తరింప
సత్కళాదీప్తి, సద్భక్తి సంతరింప
రమ్ము, రమ్మింక మకర సంక్రమణలక్ష్మి!

ఎం.పి.జానుకవి

"అయితే విను. వెనుకటికి గిరీశం అనే ఆయనుండేవాడు. ఆయన ఏమన్నా...."

"ఆయనెవరు? కన్యాశుల్కం గిరీశంగారా?"

"కాదులే, ఆయనలాంటివాడే! ఈయన్ను ముళ్లపూడి గిరీశం అంటార్లే! ఆయనేమన్నాడంటే - 'దేవుడు నన్ను స్వతంత్రుడిగా పుట్టించాడా, అస్వతంత్రుడిగా పుట్టించాడా?' అని ప్రశ్న వేసి జవాబు తనే చెప్పాడట ..."

"ఏమని?"

"అదే చెప్తున్నాను. తనను స్వతంత్రుడిగా పుట్టిస్తే, తను తనిష్టం వచ్చినట్లు బతుకుతాడు. అడగటానికి అతనికేం హక్కు ఉంది? ఒకవేళ అస్వతంత్రుడిగా పుట్టిస్తే, తను చేసే అన్ని పనులకు ఆయనే .... అంటే ఆ దేవుడే జవాబుదారీ అవుతాడు. తన తప్పేం లేదు అని వాదించాడట. మన ప్రజాస్వామ్య సూత్రం కూడ ఇందులో నిగూఢంగా దాగి ఉందిలే!"

"దానికీ, దీనికీ లంకె ఏముందిందులో?"

"ఉంది. ఓటు నుంచి పుట్టిన నాయకులు స్వతంత్రులా అస్వతంత్రులా? వాళ్లు స్వతంత్రులని ఒప్పుకున్నామనుకో, వాళ్లకు ఇష్టమొచ్చిన దగుల్బాజీ పనులన్నీ వాళ్లు చేస్తారు. అడగటానికి ప్రజలెవరు? ఒకవేళ అస్వతంత్రులన్నామనుకో, వాళ్లు చేసే పనులకన్నింటికీ ప్రజలదే జవాబుదారీ. ఎందుకంటే ఓట్లేసి అటువంటి వారిని గెలిపించినందుకు. అర్థమయిందా?"

"బాగుంది మీ తర్కం!"

"అందుకని మన తప్పేం లేదు. అంతా ఆ జగన్నాటక సూత్రధారి ఆడుతున్న నాటకం. శివుడాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. నాకీ బుద్ధి పుట్టించి నడిపిస్తున్నాడా పరమశివుడు. కావాలంటే నీవు రోజూ పూజలు చేసే దేవుణ్ణే అడుగు. కాదంటాడేమో!"

"ఇదిగో, నా పూజల్ని, వ్రతాలని ఎద్దేవా చేశారంటే నేనూరుకోను. ఎవరి నమ్మకాలు వారికుంటాయి. మీరు నాస్తికులైనంత మాత్రాన అందరూ నాస్తికులు కావాలంటే ఎలా?"

"నేను నిన్ను నాస్తికురాలివి కమ్మని ఎప్పుడన్నాను? ఒకరకంగా నీ పద్ధతే రైటు! నేనూ సపోర్ట్ చేస్తాను."

"ఇదొక కొత్త ఎత్తులా ఉంది. నన్ను ఉబ్బేయ్యటానికి. అసలు విషయం దాటెయ్యటానికి."

"కొత్త ఎత్తు కాదు, ఎత్తు భారం కాదు. ఏదైనా వాదిస్తే లాజిక్ ఉండాలి. అది లేకపోతే వాదన వృథా."

"ఏమిటండీ ఇందులో మీ లాజిక్కు,

మాజిక్కు?"

"ఇది నా లాజిక్కు కాదు, గోపీచంద్‌గారిది."

"మధ్యన ఆయనెవరు?"

"దిక్కుమాలిన పత్రికలన్నీ చదువుతుంటే నీకు గోపీచంద్ ఎవరో ఎలా తెలుస్తుంది?"

"నాకు తెలియకపోతేనేం? ఇంట్లో మీరున్నారుగా ఎన్‌సైక్లోపీడియా. నా తెలివిని ఎద్దేవా చేయటమెందుకు గాని, ఆ మహానుభావుడేమన్నాడో సెలవియ్యండి, విని తరిస్తాం!"

"ఆయన మనకున్న కొద్దిమంది మంచి రచయితల్లో ఒకరు. ముందుగా భౌతికవాదపు సబ్బు ఒంటినిండా పట్టించుకుని, ఆధ్యాత్మికవాద గంగలో మునిగి, ఆ రెండు వాదాల సమన్వయకర్తగా పైకి తేలారు. ఆయన లాజికేమిటంటే - కలడు కలండనువాడు కలడో లేడో, స్వర్గసుఖాలు, నరక బాధలు అసలున్నాయో లేవో తెలిసినవాళ్లెవరూ లేరు. తెలుసుకోగలిగిన అవకాశము లేదు. తెలుసునన్నవాడికి తెలియనే తెలియదు. లేవన్నవాడికి అంతకంటే తెలియదు. కాబట్టి తెలిసీ తెలియని, తెలుసుకోలేని వ్యవహారాలమీద అనవసరపు సిద్ధాంతాలు, రాద్ధాంతాలు ఎందుకు? మనం ఎలాగూ, అమ్మలక్కలతో, పుట్టింటి వాళ్ల గురించో, అత్తింటివాళ్లగురించో వగైరా వగైరా వాటిగురించి సమయం చాలా వెచ్చిస్తూనే ఉంటాం. అయిన దండగ ఎలాగా అవుతున్నది కాబట్టి రోజూ ఓ పది నిముషాలు భగవద్ధ్యానం చేసుకుంటే తప్పేముంది? ఒకవేళ ఆయనుంటే నీవు చేసిన పాపాలన్నీ క్షమించి జన్మరాహిత్యాన్నిస్తాడు. లేడనుకో, వచ్చే నష్టమేముంది? రోజుకు ఒక కొబ్బరికాయ, నాలుగు సంబ్రాణి కడ్డీలు, పిడికెడు దూదే కదా! అంటరాయన. ఈ లాజిక్ బాగుంది కదూ?"

"ఎత్తుభారంలా ఉంది. అంటే నేనీ పూజలు, పునస్కారాలన్నీ స్వర్గసుఖాలకోసం, దేవుడి మెహర్బానీకోసం చేస్తున్నాననంటారు. అంతేగా మీ ఉద్దేశ్యం?"

"ఇందులో నా ఉద్దేశమేముంది? ఆయనగారన్నది చెప్పాను."

"అవును. ఆయనగారన్నది అడ్డం పెట్టుకుని నన్ను, నా పూజల్ని ఆడిపోసుకోవటం తెలుస్తూనే ఉంది. నేనేం వెర్రిబాగుల్దాన్ని కాదు."

"నేనెప్పుడన్నానా మాట?"

"ఇంకా వేరే అనాలా? రాజుగారి పెద్ద భార్య మంచిదంటే చిన్న భార్య చెడ్డదని విడమరిచి చెప్పాలా?"

"అదిగో, మళ్లీ లాజిక్ లేకుండా మాట్లాడుతున్నావు."

"నేనేం మాట్లాడటంలేదు. మీరే వితండవాదం చేస్తున్నారు."

"రాజుగారి పెద్ద భార్య గురించి నాకు తెలుసు కాబట్టి చెప్పాను మంచిదని. చిన్నదాని గురించి నాకు తెలియదు కాబట్టి నేను ఆమెను గూర్చి చెప్పలేదు. దానికి ఇలా ఇన్‌ఫరెన్స్ లాగటం కుతర్కమవుతుంది."

"ఇదిగో, మీరు కాలికేస్తే మెడకు, మెడకేస్తే కాలికి వేసి వాదిస్తున్నారు. అసలు విషయాన్ని గాలికొదిలి ఏదేదో వాగుతుంటే విని తల ఊపటానికి నేనేమీ వెర్రి నాగమ్మను కాదు. నేను అడిగిన విషయాన్ని ముందు తేల్చి చెప్పండి!"

"దేనిని?"

"సిగరెట్లు మానేసే విషయాన్ని."

"ఆ విషయం గురించి అప్పుడే మాట్లాడుకున్నాం కదా?"

"ఏం మాట్లాడుకున్నాం. నేను కాఫీలు,



మా ఖాతాదారులకు, జిల్లా ప్రజలకు, సింగిల్ విండో సభ్యులకు, బ్యాంకు అధికారులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు!

## ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి.

కరీంనగర్
రి. నెం. 21520. ESTD. in 1921
ఫోన్లు : 43760, 43293, 41038



శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి



Ch. వీరస్వామి, జనరల్ మేనేజర్



శ్రీ గండ్ర వెంకటేశ్వరరావు
కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్

రైతుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా వెలిసిన ఏకైక బ్యాంక్
చిన్న, సన్నకారు రైతుల, చేనేత కార్మికుల, బడుగు, బలహీనవర్గాల, ఉద్యోగుల, వ్యాపారస్తుల, సాంఘిక, ఆర్థిక స్థితిగతులను అభివృద్ధిపరిచే బ్యాంక్

| తేది 30.09.1998 తేది నాటికి బ్యాంక్ ఆర్థిక పరిస్థితి | |
|---|---|
| *షేర్ క్యాపిటల్ | : 1,117.24 |
| *రిజర్వులు | : 1,583.84 |
| *డిపాజిట్లు | : 6,152.99 |
| *బారోయింగ్స్ | : 14,443.53 |
| *వర్కింగ్ క్యాపిటల్ | : 23,303.60 |

మా బ్యాంక్‌లోగల డిపాజిట్ స్కీములు :

* సేవింగ్స్ బ్యాంక్
* కరెంట్ అకౌంట్
* ఫిక్సిడ్ డిపాజిట్
* జనరంజని డిపాజిట్
* వాణీ హయ్యరు ఎడ్యుకేషన్ స్కీమ్
* స్వర్ణ క్యాష్ సర్టిఫికేట్ స్కీమ్
* రికరింగ్ డిపాజిట్ స్కీమ్
* ధనలక్ష్మి డిపాజిట్ స్కీమ్

* అన్ని డిపాజిట్లపై ఇతర వాణిజ్య, జాతీయ బ్యాంకులకన్నా 1/2 % అధికవడ్డీ
* డిపాజిట్ దారుల డిపాజిట్లపై డిపాజిట్ ఇన్సూరెన్స్ చేయబడును.
* మా వద్దనున్న డిపాజిట్‌దారుల సేవార్థమై జిల్లాలో 28 బ్రాంచీలు పనిచేస్తున్నాయి.

శ్రీ హెచ్. వీరస్వామి,
జనరల్ మేనేజర్

శ్రీ గండ్ర వెంకటేశ్వరరావు,
అధ్యక్షులు

వక్కపొడులు, సినిమాలు మానేస్తే మీరు సిగరెట్లు మానేస్తానంటారు. అంతేనా?"

"అంతే కాదు, వాయిదాలమీద ఆ చీరలు కొనటం కూడా మానేయ్యాలి."

"మీది విడ్డూరం కాకపోతే నేనేం పేర్చి పెడుతున్నానండీ బీరువానిండా! మీ తమ్ముడి భార్య యశోద బట్టల బీరువా ఎప్పుడైనా చూశారా? మొన్న నర్సింహం మామయ్య కొడుకు పెళ్లికి వెళ్లినప్పుడు ఒంగోలులో దిగాను కదా! అప్పుడు చూశాను, దానితో పోలిస్తే నాకెన్ని ఉన్నాయండీ? న్యాయంగా చెప్పండి."

"ఒకరితో పొంతన వద్దు. ఎవరి జీవితాలు వారి సొంతం. మధ్యలో వాళ్ల ఊసెందుకు? మనం బతకాల్సిన బతుకులు ఇతరులను ఆదర్శంగా పెట్టుకుని కాదు. మనకు అవసరమా, కాదా? మనకు అందుబాటులో ఉందా, లేదా? అనే ఆలోచించాలేగానీ పక్కింటి భాగోతాలక్కరలేదు."

"సరే, పోనీండి! కానీ మీరు సిగరెట్లు మానేసే విషయం ఎందుకు ఆలోచించటంలేదో చెప్పండి. మీ అలవాట్లకు, నా అలవాట్లకు ఏదో లంకె ఉందంటున్నారు కదా! అదేదో సెలవియ్యండి."

"అయితే విను, అసలు మన మనసుల్లో ఏదో లోపముంది. మనసా, వాచా, కర్మణా అన్నారు. మన లోపలి ఆలోచనలు వేరు, బయటికి చెప్పేది వేరు. తరించేసే పనులు వేరు. వీటిమధ్య ఎక్కడా పొంతన కుదరటంలేదు. మనం తెలుసో, తెలియకో, అర్థానికో, పరార్థానికో, స్వార్థానికో ఒక అభిప్రాయాన్ని ఏర్పరుచుకుంటాం. అదే సరైనదనే నమ్మకాన్ని పెంచుకుని పోషిస్తాం. సమర్థించుకోవటానికి అవసరమైన రీజనింగ్ అంతా జమచేసుకుంటాం. కానీ తనలాగే ఇతరులు కూడా తమతమ సొంత అభిప్రాయాలేర్పరుచుకుని ఉంటారని ఆలోచించం. ప్రతివాడికి రెండోవాడి అభిప్రాయం తప్పనిపిస్తుంది. ఎదురుగా ఏమీ అనకపోయినా చాటుమాటునైనా విమర్శిస్తూనే ఉంటాం.

ఉదాహరణకు - నేను సిగరెట్లు కాల్చటం అనారోగ్యమని నీ అభిప్రాయం. చాలామంది అభిప్రాయం కూడా. నిజమే, నేను ఒప్పుకుంటాను. కానీ వక్కపొడులు, కాఫీలు అంత ప్రమాదకరమైన అలవాట్లు కాదని నీ వాదన. అదీ ఒప్పుకుంటాను. కానీ ఈ రెండింటిమధ్య ఉన్నది ఒకటే కామన్ ఫాక్టర్. అది 'అలవాటు తీవ్రత'. కాఫీ అయినా, సిగరెట్ అయినా దాని బాగోగులు బేరీజువేసుకోకుండానే అలవాటు చేసుకున్నాం. అది వదిలిపెట్టలేనంత తీవ్రంగా మనలను వశపరచుకుంది. అంటే మనం మన అలవాట్లకు బందీలైనాము. ఇక్కడ ఆలోచించాల్సింది ఆ 'అలవాటు తీవ్రత'నుండి విముక్తి కాగల మానసిక దృఢసంకల్పం. ఆ సంకల్పబలం లేకపోవడమే మన బలహీనతను ఎదుర్కోలేకపోవడమే, మన బలహీనత. దీనికి మారుగా మనకనుకూలమైన రీజనింగ్‌నంతా పోగుచేసుకుంటున్నాం. ఇది కేవలం వ్యక్తులలో కాదు, సంస్థలలో, పార్టీలలో .... చాలాచోట్ల ఇదే తంతు. చిత్తశుద్ధి తక్కువ. చెప్పే అబద్ధాలు ఎక్కువ. పేపరు చూస్తూనే ఉన్నావుగా .... దేశం ఎలా నడుస్తోందో?"

"సరేలెండి! ఇక నా మొహానికి రాజకీయ ఉపన్యాసమొకటే తక్కువ. అవతల బోలెడు పనుంది. పనిమనిషి కూడా ఇంకా రాలేదు. ఎగగొట్టేలా ఉంది. ఓ చుక్క కాఫీ తాగి .... వూఁ .... మీకు కూడా ఇవ్వమంటారా? మీకెందుకులెండి, ఈ దురలవాటు ...!"

శ్రీమతి చివాలున లేచి వెళ్లింది వంటింట్లోకి నవ్వుతూ. రాబోయే కాఫీకోసం ఎదురు చూస్తూ మరో సిగరెట్ వెలిగించి హాయిగా దమ్ము లాగాను. ■


సంక్రాంతి శుభాకాంక్షలతో





MADHAVI BOOK STORES

Stationery, Paper, Coffee Works, General & Sports

OLD BUS STAND, BODHAN - 503185

Dist : NIZAMABAD

MADHAVI PAPER CONVERTOR'S

NEW BUS STAND- BODHAN ✆ 73845